



# కరపత్రం

SINCE 2014

బుధవారం జూన్ 10, 2026 సంపుటి : 2 సంచిక : 239 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## మహిళా సాధికారతకు మరో అడుగు

## మహిళా సంఘాలకు

# 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ

## ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట

- వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు
- మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది
- వారి దెబ్బకే కొందరు ఫ్రామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు
- కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు
- బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు
- పరేడ్ గ్రౌండ్స్ సభలో సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,జూన్9 :**
మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథకం ఆపాలని కొంతమంది చూశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు.

మిగతాది 2లో



# మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా

## 8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు

### హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి

- ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహి విమర్శలు
- మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయన్న ఎన్‌డీఎస్‌ఏ
- మీడియా సమావేంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూన్9 :**
తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్టాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు.ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రోక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ ఆబద్దాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు.
8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు. భవిష్యత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు.
తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో మూడు బ్యారేజీల టెస్టింగ్ పక్రియపై సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టం చేసిందన్నారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

2లో..

## ఈ ఏడాదే పాలేరుకు

# గోదావరి జలాలు

- రాష్ట్రంలో కోటీ యాభై లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం,జూన్9 :**
ఈ ఏడాదిలోనే పాలేరుకు గోదావరి జలాలు వస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. రైతులను బాధపెట్టే వారే రేవంత్‌రెడ్డిని విమర్శిస్తున్నారని అన్నారు. తెలంగాణలో కోటీ యాభై లక్షల టన్నుల ధాన్యం పండించారని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు 75 లక్షల టన్నుల మెట్రిక్ ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. మంగళవారం నేలకొండపల్లి మండలం చెరువు మాదారంలో డీసీసీబీ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ



2 లో

కార్యక్రమానికి మంత్రి తుమ్మల హాజరై మాట్లాడారు. అన్ని వ్యవసాయ పంటలు పండించే నియోజకవర్గం పాలేరు అని అభివర్ణించారు. నేడు పాలేరు ధనిక నియోజకవర్గమని ఉద్ఘాటించారు.

## మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్

- ఫ్రీ బస్సు తీసుకొస్తే కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు
- మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



**హైదరాబాద్,జూన్9:**
మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కాంగ్రెస్ సర్కార్ కోరుకుంటే బీఆర్ఎస్ ఏడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు ఎదిగితే బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఫ్రీ బస్ స్కీమ్ తీసుకొస్తే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ప్రభుత్వం మహిళా శక్తి సభ నిర్వహించింది. మంత్రి సీతక్క ఈ సభకు హాజరై ప్రసగించారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తెలిపారు.



## ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కార్యాలయం ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూన్9 :**
ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం... సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై వారికి దిశా నిర్దేశర చేశారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

### ప్రాజెక్టులకు అడ్డుపడ్డానని

# నిరూపిస్తావా

- నిరూపిస్తే వెంటనే రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్



**న్యూఢిల్లీ,జూన్9 :**
తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులను తాను అడ్డుకుంటున్నానని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సాధించినా తెలంగాణ ప్రజల బతుకులు మాత్రం మారలేదంటూ కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి సోకులు చేస్తున్నారంటూ గత బీఆర్ఎస్, ప్రస్తుత రేవంత్ సర్కార్ తీరును ఆయన ఎండగట్టారు. హైదరాబాద్‌లో భూములు మిగిలే పరిస్థితి లేదన్నారు. మంత్రులతోపాటు అందరూ భూ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని చెప్పారు.

మిగతాద్ది 2 లో



2 లో

## మహిళలను మభ్య పెడుతున్న సిఎం

- ముందు అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించండి
- ఎక్స్ వేదికగా హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,జూన్9 :**
అంగన్‌వాడీలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీతాలు చెల్లించడం లేదంటూ బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని రేవంత్ మభ్యపెడుతున్నారని ఆగ్రహించారు.



2 లో

## దేవాలయాల్లో చేనేత శాలువాలే అందించాలి

- మంత్రి కొండా సురేఖకు గజం అంజయ్య వినతిపత్రం
- సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ
- ఆలయాల్లో చేనేత వస్త్రాల వినియోగం పరిశీలిస్తామని హామీ

# హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షం

- అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్,జూన్9 :**
హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కారణంగా ఏర్పడిన పరిస్థితులపై హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ కమిషనర్, సిటీ పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌లతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తక్కువ సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు వరకు వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు.



2లో..

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం జూన్ 10, 2026

## మహిళా సాధికారతకు మరో అడుగు

మొదటి పేజీ తరువాయి

మిడ్ డే మీల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్పగించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. 8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్రస్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మహిళా సంఘాలను

ఆదుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుంది. మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించలేదు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? మహిళలతో పెట్టుకున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయింది. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించాం' అన్నారు. అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలు. ఆడబిడ్డ పుడితే.. మహాలక్ష్మి వచ్చిందని సంతోషపడే సంస్కృతి మనది. మన సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుంది. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని మేం పరిపాలన చేస్తున్నాం. అమెరికాలో మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పట్టింది. భారత్‌కు స్వాతంత్య్రం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూకే దక్కుతుందని రేవంత్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ రిజర్వేషన్లు ఇచ్చారు. సోనియా గాంధీ 2013లో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు ప్రవేశపెట్టారు. అంబానీ, ఆదానీలకు పోటీగా పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని అన్నారు.

## మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా

మొదటి పేజీ తరువాయి

దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు. రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వరిలో 61 శాతం తెలంగాణలోనే అవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించామని.. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని దుష్ప్రచారం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీరుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ.. తెలంగాణలో సేకరించినంతా ధాన్యం సేకరించలేదని తెలిపారు. అలాంటి బీజేపీ నేతలు ఇక్కడ యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రతిపక్షాలు చెప్పేవి అన్ని అబద్ధాలేనని మండిపడ్డారు. ధాన్యం విషయంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని పదిసార్లు కలిశామని తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని కోరామని.. కానీ కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదని ప్రశ్నించారు. రైతులపై బీజేపీ వైఖరి స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా బాధ్యతగా ధాన్యం కొనుగోలు చేయలేదని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలనే అంశంపై.. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో హమాలీల సమస్య ఎక్కువగా ఉందని ప్రస్తావించారు. మోస్ట్ అడ్వాన్స్ మోడరైజేషన్ సిస్టం తేవాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో ఇప్పుడు ఉన్న స్టోరేజ్ సరిపోవట్లేదని తెలిపారు.

## మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

రూ.2 వేల కోట్ల వడ్డీ డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుదని చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మూడు వేలకు పైగా మహిళా సంఘాలకు ఐకేపీ సెంటర్లు ఇచ్చామని.. వీటి ద్వారా ఆడబిడ్డలకు గతేడాది రూ.159 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో చదువుకోని 12 లక్షల మంది మహిళలకు చదువు చెప్పిస్తున్నామన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా మహిళా సంఘాల్లో చేర్చుతున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచానికి చూపిస్తున్నామని అన్నారు.

## ప్రాజెక్టులకు అడ్డుపడ్డానని నిరూపిస్తావా

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు తాను భయపడే వ్యక్తిని కానన్నారు. సీఎం రేవంత్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం స్థాయిని మరిచి మాట్లాడుతున్నారంటూ రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డిలాగా తాను మాటకారిని కాను.. కానీ మాటపై నిలబడే వ్యక్తిని అని కిషన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. పదవులు, అధికారం కోసం మాటలు మార్చే వ్యక్తిని తాను కానని స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని అధికార పార్టీ నేతలకు కిషన్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. మీరిచ్చిన ఏ గ్యారంటీ అయినా అమలు చేశారా? అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వ్యంగ్యంగా అన్నారు. దోచుకోవడం, దాచుకోవడం, ప్రజలను వంచించడంలో.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను సీఎం రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను గమనించాలంటూ తెలంగాణ సమాజానికి ఈ సందర్భంగా సూచించారు. సీఎం రేవంత్‌కు తాము గులాంలు కామన్నారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదని మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# దేవాలయాల్లో చేనేత శాలువాలే అందించాలి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు ఆశీర్వచనంగా చేనేత రంగం ద్వారా తయారు చేసిన శాలువాలను మాత్రమే అందించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ చేనేత కళాకారుడు గజం అంజయ్య దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖను కోరారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖను జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చేనేతకారులు స్వచ్ఛమైన నూలుతో తయారైన శాలువాతో మంత్రిని సత్కరించారు. యాదాద్రి, భద్రాచలం, బాసర, వేములవాడ తదితర ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సేవల్లో పాల్గొనే భక్తులకు అందించే శాలువాలు ప్రస్తుతం పెద్దమొత్తంలో మరమగ్గాలు, మిల్లుల్లో కృత్రిమ నూలుతో తయారవుతున్నాయని ఆయన మంత్రి సురేఖకి వివరించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా దేవాలయాల్లో ఎ÷–లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధిస్తున్న పరిస్థితుల్లో సింథటిక్ నూలుతో తయారైన శాలువాల వినియోగాన్ని కొనసాగించడం సముచితం కాదని తన అభిప్రాయాన్ని మంత్రి సురేఖ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో చేనేత రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విత్రమైన దేవాలయాల్లో భక్తులకు అందించే శాలువాలు స్వచ్ఛమైన పత్తి లేదా పట్టు చేనేత వస్త్రాలతో తయారైతే వాటికి మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువ చేకూరుతుందని అంజయ్య మంత్రి సురేఖ గారికి తెలిపారు. అదే సమయంలో ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది చేనేత కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు తెలంగాణ చేనేత సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు. అందువల్ల రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో చేనేతతో తయారైన పవిత్ర శాలువాల వినియోగాన్ని ప్రోత్సహించేలా ప్రభుత్వం తగిన విధాన నిర్ణయం తీసుకోవాలని అంజయ్య మంత్రిగారికి విజ్ఞప్తి చేశారు. గజం అంజయ్య చేసిన సూచనలు, ప్రతిపాదనలను మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్వీకరించారు. ఈ దిశగా కృషి చేస్తున్న గజం అంజయ్యను మంత్రి సురేఖ అభినందించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంప్రదాయాల సంరక్షణలో చేనేత కార్మికులు పోషిస్తున్న పాత్ర అమూల్యమైనదని ఆమె కొనియాడారు. ఆలయాల్లో చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయ పరిరక్షణతో పాటు చేనేత కార్మికుల జీవనోపాధికి ఊతం లభిస్తుందని అన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి చేనేత రంగానికి మద్దతుగా తగిన చర్యలు చేపడతామని గజం అంజయ్యకు హామీ ఇచ్చారు. చేనేత రంగ పురోగతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## ఈ ఏడాదే పాలేరుకు గోదావరి జలాలు

మొదటి పేజీ తరువాయి

నాగార్జునసాగర్ జలాలతో పాటు, భక్తరామదాసు, గోదావరి జలాలతో నియోజకవర్గం పునీతమవుతోందని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. ఈ పనుల కోసం రూ.4,900 కోట్లు కేటాయించామని వెల్లడించారు.రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామని స్పష్టం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రంలో ఎక్కడా రుణమాఫీ చేయలేదని.. అప్పులు చాలా ఉంటాయని అన్నారు. తమ ప్రభుత్వం పంటరుణాల వరకు రుణమాఫీ చేసిందని ప్రస్తావించారు. ఖజానాపై భారం ఉన్నప్పటికీ రూ.27 వేల కోట్లు రైతు భరోసా ఇచ్చామని స్పష్టం చేశారు.

పక్క రాష్ట్రంలో మొక్కజొన్న కొనటం లేదని మంత్రి తుమ్మల తెలిపారు. పక్క రాష్ట్రాల రైతులు ఇక్కడ రైతుల పేరు మీద అమ్ముకుంటున్నారని చెప్పుకొచ్చారు. పనిచేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వాదిస్తే ప్రజల బతుకులు బాగుంటాయని తెలిపారు. డీజిల్, యూరియా ఇచ్చేది కేందప్రభుత్వమేనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులు చేయదన్నారు. రైతులు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షం

మొదటి పేజీ తరువాయి

గరంలోని ఒక్కసారిగా ఈదురు గాలులు వీయడంతో పలు ప్రాంతాల్లో చెట్లు కూలిపోవడం, విద్యుత్ తీగలు తెగిపడిన ఘటనలపై మంత్రి ఆరా తీశారు. విద్యుత్ షాక్ తో ఇద్దరు వ్యక్తులు మరణించారని తెలుసుకున్న సమాచారంతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కూలిన చెట్లు ,తెగిన విద్యుత్ తీగలు తొలగించడానికి సహాయక చర్యలను వేగవంతం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్, విద్యుత్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## మహిళలను మభ్య పెడుతున్న సిఎం

మొదటి పేజీ తరువాయి

అంగన్‌వాడీలకు ముందు జీతాలు చెల్లించి మహిళలపై ముఖ్యమంత్రికి ఉన్న గౌరవాన్ని నిరూపించుకోవాలన్నారు. రెండు నెలలుగా జీతాలు అందక 62 వేల మంది అంగన్‌వాడీలు కష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. 'రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 62 వేల మంది అంగన్‌వాడీ సోదరీమణుల కష్టాలు మీకు కనిపించడం లేదా?. నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుతుంది. సాటి మహిళల కన్నీటి గోసను మహిళా మంత్రిగా ఉన్న సీతక్క అర్థం చేసుకోకపోవడం శోచనీయం. గత ప్రభుత్వంలో అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారి గౌరవాన్ని పెంచారు. వారు వర్కర్లు కాదని, టీచర్లని పేర్కొంటూ హోదాను ఉన్నతీకరించారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.13,650కు, మినీ అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.7,800కు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800కు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.18వేలకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. మాయమాటలు చెప్పి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీగతీ లేదు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక అబద్ధాల ప్రచారం చేస్తున్నట్లు కాంగ్రెస్ వైఖరి ఉంది. సమస్యల పరిష్కారం కోసం 'ఛలో సెక్రటేరియట్' పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. అంగన్‌వాడీలపై పోలీసులను ప్రయోగించి దుర్మార్గమైన చరిత్రను కాంగ్రెస్ మూటకట్టుకుంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. మీ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీ కొడుతున్నారన్న విషయాన్ని గుర్తించండి. పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీల వేతనాలను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ పోస్టు పెట్టారు.

## పచ్చిరొట్ట పంటల సాగుతో భూమి సారవంతం
### వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి సూచన

వ్యవసాయ భూముల్లో సేంద్రియ కర్బన పదార్థం తగ్గిపోవడం, నేల గట్టిపడటం, నీటి నిల్వ సామర్థ్యం క్షీణించడం, రసాయన ఎరువుల వినియోగం పెరగడం వంటి సమస్యలను అధిగమించేందుకు రైతులు పచ్చిరొట్ట పంటల సాగును విస్తృతంగా చేపట్టాలని వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి సూచించారు. జనుము, జీలుగు, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట పంటలను ప్రధాన పంటలకు ముందు లేదా రెండు పంటల మధ్యకాలంలో సాగు చేసి, పూత దశలో భూమిలో కలియదున్నడం ద్వారా నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెరిగి భూమి సారవంతమవుతుందని తెలిపారు. ఈ పంటలను భూమిలో కలపడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఉపయోగకరమైన సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. పచ్చిరొట్ట పంటల వేర్ల వద్ద అభివృద్ధి చెందే సూక్ష్మజీవులు గాలిలోని నత్రజనిని భూమిలో స్థిరపరచి మొక్కలకు సహజ పోషకాలను అందిస్తాయని తెలిపారు. దీంతో రసాయన ఎరువుల అవసరం తగ్గి సాగు ఖర్చులు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. మామిడి, జామ, నిమ్మ, కొబ్బరి, ఆయిల్ పామ్ వంటి పండ్ల తోటల మధ్య పచ్చిరొట్ట పంటలను సాగు చేసి వాటిని కలియదున్నడం లేదా చెట్ల చుట్టూ పరిచి ఉంచడం ద్వారా సహజసిద్ధమైన మల్చింగ్ ఏర్పడుతుందని తెలిపారు.

## మొహర్రం ఊరేగింపునకు విస్తృత ఏర్పాట్లు
### మొహర్రం ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష

– రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

ఈనెల 16న జరగనున్న మొహర్రం ఉరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొహర్రం పవిత్ర మాసం ఏర్పాట్లపై మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్లు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు తాగు నీటి సరఫరా చేయాలని, జి.హెచ్.ఎం.సి అధికారులు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీ–కా–ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఫహీం కురేషీ, చార్మినార్, బహదూర్‌పురా, యాకత్ పురా, నాంపల్లి, కార్వాన్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలు, మీర్ జుల్ఫెకర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ హుస్సేన్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, మీర్జా రహ్మత్ బేగ్, వక్ఫ్ బోర్డు చైర్మన్, మైనారిటీ్ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్(ఊఓచాః) ఎండీ అశోక్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, వక్ఫ్ బోర్డు అఇక్ష తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగానే అడుగులు...

### స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామికవృద్ధికి ప్రాధాన్యం

- పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములు
- 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్(ఎఫ్ టీసీసీఐ) ఆధ్వర్యంలో మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఐటీ, లైఫ్ సైన్సెస్ నుంచి మ్యానుఫ్యాక్చరింగ్, డీప్–టెక్ వరకు తెలంగాణను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరిశ్రమ 4.0 విప్లవంలో భాగంగా దూసుకొస్తున్న ఆటోమేషన్, డీప్–టెక్ సవాళ్లను ఎదుర్కొనేలా రాష్ట్రంలో కాంప్రహెన్సివ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే సమయంలో... భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామిక వృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పారిశ్రామికాభివృద్ధి అనేది కేవలం భూమి, మూలధనంపైనే కాకుండా... మేధో సంపత్తి, నాలెడ్జ్ ఎకానమీ ఆధారంగానే సాధ్యమవుతుందన్నారు. అందుకు... పరిశ్రమల అవసరాలకు, విద్యాసంస్థల శిక్షణకు మధ్య ఉన్న స్కిల్ గ్యాప్ ను పూడ్చాల్సిన అవసరముందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను స్కిల్ క్యాపిటల్ గా మార్చాలనే సంకల్పంతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతోనే ముందుకెళ్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధిని కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు

విస్తరిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలను మరింత ప్రోత్సహించేందుకు దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక 'ఎంఎస్ఎంఈ పాలసీ'ని తీసుకొచ్చామన్నారు. పారిశ్రామికవేత్తలకు 2017 నుంచి చెల్లించాల్సిన పెండింగ్ సబ్సిడీలను దశలవారీగా చెల్లిస్తున్నామన్నారు. అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకునే కనీస వేతనాలను నిర్ణయించామన్నారు. పారిశ్రామికవేత్తలను మేం కేవలం పెట్టుబడిదారులుగా మాత్రమే చూడటం లేదని... రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములుగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పారిశ్రామికవేత్తలిచ్చే సలహాలు, సూచనలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సరికొత్త ఆవిష్కరణలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎఫ్ టీసీసీఐ ప్రతినిధులు రవి కుమార్, కేకే మహేశ్వరీ, శ్రీనివాస్ గరిమెల్లా, భాస్కర్ రెడ్డి, అనిల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం జూన్ 10, 2026

# బిజెపి కమలం పువ్వు

# తెలంగాణలో నీటి ముల్లులా గుచ్చుకుంటుందా!

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

▪ తెలంగాణలో బిజెపి ని హేళనగా చూసే వారికి, బిజెపి గుర్తు ను నీటి పువ్వులా మెత్తగా గుచ్చాలని పార్టీ వ్యూహకర్తలు పతకాలు రూపొందిస్తున్నారనే వార్తలు వెలువడుతున్నాయి

తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ ప్రస్థానం ఒక అద్భుతమైన రాజకీయ ప్రయాణం. ఒకప్పుడు నామమాత్రపు ఉనికి కలిగిన స్థాయి నుండి, నేడు రాష్ట్రంలో ఒక ప్రధాన రాజకీయ శక్తిగా ఎదిగేవరకు బిజెపి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంది.

▪ ఈ వ్యాసంలో తెలంగాణలో బిజెపి ఉత్తాన పతనాలున్నాయి.

గత వైభవపు కమ్యూనిస్టుల పాత్ర మరియు భవిష్యత్తులో కమలం పార్టీ అనుసరించబోయే వ్యూహాలు,సెక్యులర్ హిందూ వ్యతిరేక సెక్యులర్ రాజకీయాలను ఎదుర్కొనే చతురత పై బిజెపి ప్రభావం ఆధార పడి ఉన్నది.

### ▪ తెలంగాణలో బిజెపి ఉత్తాన పతనాల చరిత్ర

తెలంగాణ గడ్డపై బిజెపి ప్రస్థానం కేవలం ఓట్ల గణితం కాదు. అది ఒక సుదీర్ఘ పోరాటాల బిజెపి భావజాల బలం.

### ▪ తొలి అడుగులు & 1984 వైభవం

1984 లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి కేవలం 2 స్థానాలు గెలుచుకుంటే..
అందులో ఒకటి తెలంగాణ లోని హన్మకొండ పార్లమెంట్ స్థానం.
పి.వి. నరసింహారావుపై బిజెపి అభ్యర్థి చందుపట్ల జంగారెడ్డి గెలిచిన చరిత్ర తెలంగాణ బిజెపి ది.ఇది తెలంగాణలో బిజెపి కి ఉన్న పాత పునాదిని సూచిస్తుంది.ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీతో పొత్తుల వల్ల బిజెపి సొంతంగా ఎదిగే అవకాశం తగ్గుతూ వచ్చింది.

### ▪ తెలంగాణ రాష్ట్ర సాధనలో పాత్ర

ఒక ఓటు - రెండు రాష్ట్రాలు" అంటూ 1997 కాకినాడ తీర్మానంతో బిజెపి ప్రత్యేక తెలంగాణకు సైద్ధాంతిక మద్దతు ఇచ్చింది.

▪ 2014 లో పార్లమెంట్‌లో సుష్మా స్వరాజ్ నేతృత్వంలో బిజెపి బేషరతుగా బిల్లుకు మద్దతు ఇచ్చి రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది

కానీ, తెలంగాణలో బిజెపికి సరైన నాయకుడు లేక ఈ అవకాశాన్ని అందుకోలేక 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ క్రెడిట్ అంతా కేసీఆర్ (BRS) ఖాతాలోకి వెళ్లడంతో బిజెపి వెనుకబడింది.

### ▪ 2019 లో బిజెపి ఉత్తానం

2019 లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా 4 ఎంపీ స్థానాలు..కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, సికింద్రాబాద్ గెలుచుకుని బిజెపి ఒక్కసారిగా రేసులోకి వచ్చింది.

ఆ తర్వాత దుబ్బాక, హుజూరాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో విజయాలు, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో 48 డివిజన్లు సాధించడంతో తెలంగాణలో "తదుపరి ప్రత్యామ్నాయం బిజెపి" నే' అనే వాతావరణం నెలకొంది.

### ▪ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వెనుకంజ

2023 అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు దూకుడుగా ఉన్న బిజెపి, బండి సంజయ్ నాయకత్వ మార్పు వంటి వాటితో కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. మరియు అంతర్గత విభేదాల వల్ల బిజెపి మూడో స్థానానికి పరిమితమైంది.బిజెపి కేవలం 8 అసెంబ్లీ స్థానాలు సాధించగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

### ▪ మళ్లీ పుంజుకున్న బిజెపి

2024 లోక్‌సభ ఎన్నికల్లో తిరిగి 8 స్థానాలు గెలుచుకుని, ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకుని కాంగ్రెస్‌కు తామే ప్రధాన ప్రత్యర్థి అని బీజేపీ నిరూపించుకుంది.
ఇక తెలంగాణ లో శిఖండి పాత్ర పోషించే కమ్యూనిస్టుల కొసరు ఓట్ల పొత్తులు,మైనారిటీ ఓట్ల గంప గుత్త వ్యతిరేకత వల్ల బిజెపి వ్యూహరచనలో తడబాట్లు జరిగాయి.

### ▪ హిందుత్వ ప్రభంజనాన్ని కమ్యూనిస్టులు అడ్డుకోగలరా?

తెలంగాణకు సాయుధ పోరాటాల, కమ్యూనిస్టు భావజాలాల సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే ప్రస్తుత రాజకీయ ముఖచిత్రంలో హిందుత్వ ప్రభంజనాన్ని అడ్డుకునే శక్యి కమ్యూనిస్టులకు లేదు అని కచ్చితంగా చెప్పవచ్చు.

### ▪ కమ్యూనిస్టులది పరిమితమైన క్షేత్రస్థాయి బలం

ఒకప్పుడు నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తిరుగులేని శక్తిగా ఉన్న సీపీఐ (CPI), సీపీఎం (CPM) పార్టీల ప్రభావం ఇప్పుడు చాలా వరకు తగ్గిపోయింది.



స్వతంత్రంగా సీట్లు గెలిచే బలం కోల్పోయి, కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ వంటి పెద్ద పార్టీల పొత్తులపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది.ఒకటి రెండు సీట్లు గెలుచుకుని తామింకా బతికే ఉన్నామని చెప్పుకోవడానికి పరిమితమయ్యారు.
కమ్యూనిస్టులు ఒంటరిగా బిజెపి ని ఎదుర్కోలేరు.పొత్తులో భాగంగా బిజెపి వ్యతిరేకంగా తమకున్న కొన్ని ఓట్లను బిజెపి ప్రత్యర్థులకు బదిలీ మాత్రం చేయగలరు.

### ▪ బిజెపి సైద్ధాంతిక పోరాటం

బిజెపి హిందుత్వ జాతీయ వాదం లైన్‌ను కమ్యూనిస్టులు బూటకపు సెక్యులరిస్ట్ లు కలిసి వర్గపోరాటాల పేరుతో వ్యతిరేకిస్తారు.
అయితే, యువతలో మరియు పట్టణ ఓటర్లలో హిందుత్వ సెంటిమెంట్ పెరగడం, రామమందిరం వంటి జాతీయ అంశాల ప్రభావం ముందు కమ్యూనిస్టుల "క్లాస్-పాలిటిక్స్" కనుమరుగయ్యాయి.

### ▪ కమ్యూనిస్టులు ఒంటరిగా బిజెపిని అడ్డుకోలేరు.

ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టులు సొంత బలంపై హిందుత్వ ప్రభంజనాన్ని అడ్డుకోవడం అసాధ్యం. కాకపోతే, వారు కాంగ్రెస్ వంటి లౌకిక పార్టీలతో జతకట్టి, సెక్యులర్ ఓట్లు చీలిపోకుండా చూడటం ద్వారా బిజెపి వ్యతిరేక ఓటును ఏకీకృతం చేయడంలో ప్రభావశీల ఉత్ప్రేరకము గా ఇంకొంత
కాలం..Catalyst గా మాత్రమే పనిచేయగలర్ను.

### ▪ బిజెపి భవిష్యత్ రాజకీయ వ్యూహం

తెలంగాణలో తదుపరి అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని బిజెపి బహుముఖ వ్యూహాన్ని.. Multi-pronged Strategy ని రచిస్తున్నదని రాజకీయ విశ్లేషణలు చేస్తున్నారు.

### ▪ హిందుత్వ ప్లస్ అభివృద్ధి ఎజెండా

బిజెపి కేవలం మతపరమైన సెంటిమెంట్లపైనే ఆధారపడకుండా, 'వికసిత భారత్' ఎజెండాను కూడా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది.
కేంద్ర నిధులు, ఉచిత బియ్యం, పీఎం ఆవాస్ యోజన, జాతీయ రహదారుల నిర్మాణం వంటి మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడం.
అదే సమయంలో ఓల్డ్ సిటీ పాలిటిక్స్, ఎంఐఎం మజ్లిస్ తుష్టీకరణ రాజకీయాలపై గట్టిగా దాడి చేయడం.

### ▪ క్షేత్రస్థాయి సంస్థాగత బలోపేతం

బిజెపి రాష్ట్ర యూనిట్ ప్రస్తుత నాయకత్వంలో జూన్ నెలాఖరు వరకు విరామం లేకుండా గ్రామ గ్రామాన తిరిగేలా కార్యాచరణ రూపొందించింది. బూత్ కమిటీల బలోపేతం, సోషల్ మీడియా నెట్‌వర్క్‌ను మరింత పటిష్ఠం చేయడం ద్వారా క్షేత్రస్థాయి నుంచి పార్టీని క్యాడర్ బేస్డ్ నుండి మాస్ బేస్డ్ పార్టీగా మార్చడం.

### ▪ కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలను టార్గెట్ చేయడం

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలులో వైఫల్యాలను ఎండగట్టడం. బీఆర్ఎస్ (BRS) గ్రాఫ్ పడిపోతున్న నేపథ్యంలో, ఆ పార్టీకి చెందిన అసంతృప్త ద్వితీయ శ్రేణి నాయకులను, ఓటర్లను తమ వైపు తిప్పుకోవడం ద్వారా ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం.

### ▪ ఒంటరి పోరుతో స్థానిక ఎన్నికల వ్యూహం

రాబోయే జీహెచ్‌ఎంసీ సొంతంగానే సోలో ఫైట్ తో బరిలోకి దిగాలని, పొత్తుల నిర్ణయాలను కేవలం అధిష్టానానికే వదిలేయాలని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది.

### ▪ జనసేనతో పొత్తు ఉంటుందా?

పవన్ కళ్యాణ్ జనసేన (JSP) తెలంగాణలోకి పునరాగమనం చేస్తున్నప్పటికీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పొత్తు పెట్టుకుంటుందా? అనేది చూడాలి.
తెలుగుదేశం జనసేన తో ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న పొత్తు తెలంగాణకు విస్తరిస్తారా లేదా అనేది అప్పటి ఎత్తుగడలతో ముడిపడి ఉంటుంది.
తెలంగాణ లో బిజెపి ఒంటరిగా మెజారిటీ స్థానాలను టార్గెట్ చేస్తోంది.

### ▪ తెలంగాణలో బిజెపి చరిత్ర ఎన్నో ఎత్తుపల్లాలతో నడుస్తున్నది.

హిందుత్వ ప్రభంజనం మరియు మోదీ బ్రాండ్ ఇమేజ్ ద్వారా అది బలపడుతున్న మాట వాస్తవమైనప్పటికీ.. తెలంగాణ లోని భిన్నమైన సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ సెంటిమెంట్లు, మరియు కాంగ్రెస్ బలమైన ఉనికిని ఎదుర్కొని అధికారం దక్కించుకోవాలని బిజెపి ప్రయత్నాలు మొదలుపెట్టింది.కేవలం సెంటిమెంట్లపైనే కాకుండా సంస్థాగత నిర్మాణం మరియు పటిష్టమైన క్షేత్రస్థాయి నాయకత్వం బలోపేతం పై బిజెపి దృష్టి పెట్టింది
తెలంగాణ లో బిజెపి ఉనికి ఏమీ ఉండదని విమర్శించేవారికి లికమలం పువ్వు ను నీటి ముల్లులిలా మెత్తగా గుచ్చడానికి బిజెపి సరికొత్త వ్యూహాలతో వస్తుందని బిజెపి కార్యకర్తలు గట్టి నిర్ణయం తీసుకున్నారని వెలువడుతున్న వార్తలు ఎలా ఉండబోతాయో ఇకపై తెలుస్తుంది.

## పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించి560 మార్కులు సాధించిన అక్షయను ప్రధాన ఉపాధ్యాయుడు సాంబయ్యను సన్మానించిన జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూన్ 9

పదో తరగతి ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ 560 మార్కులు వచ్చిన విద్యార్థినిఅక్షయ ను సన్మానించారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు పాల్గొన్నారని. కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా సన్మానించడం ఎంతో ఆనందదాయకమైన విషయమే ఎంతో గర్వకారణమైన విషయ మనీ వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వెల్దుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ వెల్దుర్తి పాఠశాలకు 100% ఫలితాలు సాధించడంలో మా తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారమే ఎంతో ఉన్నదని రానున్న రోజుల్లో కూడా వెల్దుర్తి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని తీసుకురావడమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని అతి గొప్ప పాఠశాల అని పేరు సాధించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని తాను వెల్దుర్తి పాఠశాలలో ఉన్నంత కాలంలో తాను విద్యార్థి విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరించడం లో వెనుకంజ వేయమని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్య సారాంశాన్ని విద్యార్థిని విద్యార్థులకు శ్రద్ధగా విని వారి భవిష్యత్తు మునుముందు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే విధంగానే చదువు సంధ్యలో ముందు ఉండాలని ఆకాంక్షతోనే తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను తమ కుటుంబ సభ్యులుగా నీ కాకుండా తమ పిల్లగా భావిస్తూ వారికి పాఠ్య అంశాలను చెప్పడం జరుగుతుందని పాఠ్యఅంశాలే కాకుండా వారికి క్రమశిక్షణలో ఎవరితో ఎలా ఉండాలో అనే భావాన్ని వారికి చెప్పడం జరుగుతుందని వెల్దుర్తి పాఠశాలలో చదివిన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు రానున్న రోజుల్లో నేను వెల్దుర్తి



పాఠశాలలో చదివి నా భవిష్యత్తును ఎంతో బాగుపరిచే నా యొక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మరవకుండా వారు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవడమే కాకుండా వెల్దుర్తి పేరు ప్రఖ్యాతలను రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా పలు రాష్ట్రాలకు నిదర్శనంగా మన మెదక్ జిల్లా వెల్దుర్తి పాఠశాల పేరు ప్రతిష్టలు నిల్పాలని ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తున్నాను అని వారు తెలియజేశారు నా ఈ మాటను ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు అవలంబించి మన పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని అందరి దీవెనలు అందరిపై ఉండి రానున్న భవిష్యత్తు కాలంలో ఉన్నత ప్రభుత్వ శాఖలలో ఉద్యోగపదవులను సంపాదించాలని పత్రిక ముఖంగా అందరికీ తెలియజేస్తున్నారని వారు తెలిపారు ఈ సందర్భంగా పల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ
వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య గారికి జరిగిన సన్మానం పాఠశాలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింద అని. ఈ విజయం ఒక్కరోజులో సాధించినది కాదని సమర్థ నాయకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ అద్భుత విజయానికి పునాది వేశాయి.
విద్యాసేవలకు లభించిన ఈ సన్మానం భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించేందుకు పాఠశాల కుటుంబానికి ప్రేరణగా నిలుస్తుంది.అదే విధంగామండలంలో పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండల టాపర్‌గా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షయకు సన్మానం జరగడం ఎంతో గర్వకారణం. కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ చేతుల మీదుగా అక్షయ సన్మానం పొందడం ఆమె కృషికి, పట్టుదలకు దక్కిన గొప్ప గుర్తింపు. సాధారణ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన అక్షయ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందనిఈ విజయానికి అక్షయతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం అందించిన ప్రోత్సాహం ఎంతో విలువైనది. ముఖ్యంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యా ప్రమాణాలను మరోసారి ఈ విజయం చాటిచెప్పిందనిఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,ఖదీర్ పాషా, విజయ్ మోహన్ రాజ్,, అర్చన, జయసుధ శైలజ, సృజన,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేములవాడలో నేటి నుండి వారం పాటు ధార్మిక కార్యక్రమాలు

### బ్రాహ్మణ నిత్యాన్న సత్రంలో ఏర్పాటు

కరపత్రం ప్రతినిది వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో నేటి నుండి ఈ నెల 16వ తేదీ వరకు (వారం రోజుల పాటు) వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, ఋత్విగ్వరణంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అనంతరం శ్రీ కృష్ణ యజుర్వేద సంహితార్థ క్రమ పారాయణం, హవనాలు, వేదపారాయణాలు, ప్రవచనాలు నిర్వహించనున్నారు. జూన్ 11 నుంచి 15 వరకు ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. జూన్ 16న పూర్ణాహుతి, ఆశీర్వచనం, పండిత సన్మానం, బ్రాహ్మణ భోజనాలతో కార్యక్రమాలు ముగియనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## సుభాష్‌నగర్ గుంతల రోడ్ల పనులకు శ్రీకారం

కరపత్రం ప్రతినిది వేములవాడ

వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్ రహదారిపై ఏర్పడిన గుంతలను మంగళవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ జి. లోకేష్ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే ఈ రహదారిపై శాశ్వత బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పట్టణ రహదారులను అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ రామతీర్థపు మాధవి-రాజు, మున్సిపల్ టెక్నికల్ ఆఫీసర్ అన్వేష్, సిబ్బంది సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం జూన్ 10, 2026

# పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించి560 మార్పులు సాధించిన అక్షయను ప్రధాన ఉపాధ్యాయుడు సాంబయ్యను సన్మానించిన జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్





కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూన్ 9

పదో తరగతి ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ 560 మార్కులు వచ్చిన విద్యార్థినిఅక్షయ ను సన్మానించారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు పాల్గొన్నారని. కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా సన్మానించడం ఎంతో ఆనందదాయకమైన విషయమే ఎంతో గర్వకారణమైన విషయ మనీ వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వెల్దుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ వెల్దుర్తి పాఠశాలకు 100% ఫలితాలు సాధించడంలో మా తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారమే ఎంతో ఉన్నదని రానున్న రోజుల్లో కూడా వెల్దుర్తి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని తీసుకురావడమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని అతి గొప్ప పాఠశాల అని పేరు సాధించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని తాను వెల్దుర్తి పాఠశాలలో ఉన్నంత కాలంలో తాను విద్యార్థి విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరించడం లో వెనుకంజ వేయమని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్య సారాంశాన్ని విద్యార్థిని విద్యార్థులకు శ్రద్ధగా విని వారి భవిష్యత్తు మునుమందు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే విధంగానే చదువు సంధ్యలో ముందు ఉండాలని ఆకాంక్షతోనే తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను తమ కుటుంబ సభ్యులుగా నీ కాకుండా తమ పిల్లగా భావిస్తూ వారికి పాఠ్య అంశాలను చెప్పడం జరుగుతుందని పాఠ్యఅంశాలే కాకుండా వారికి క్రమశిక్షణలో ఎవరితో ఎలా ఉండాలో అనే భావాన్ని వారికి చెప్పడం జరుగుతుందని వెల్దుర్తి పాఠశాలలో చదివిన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు రానున్న రోజుల్లో నేను వెల్దుర్తి పాఠశాలలో చదివి నా భవిష్యత్తును ఎంతో బాగుపరిచే నా యొక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మరవకుండా వారు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవడమే కాకుండా వెల్దుర్తి పేరు ప్రఖ్యాతలను రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా పలు రాష్ట్రాలకు నిదర్శనంగా మన మెదక్ జిల్లా వెల్దుర్తి పాఠశాల పేరు ప్రతిష్టలు నిల్పాలని ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తున్నాను అని వారు తెలియజేశారు నా ఈ మాటను ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు అవలంబించి మన పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని అందరి దీవెనలు అందరిపై ఉండి రానున్న భవిష్యత్తు కాలంలో ఉన్నత ప్రభుత్వ శాఖలలో ఉద్యోగపదవులను సంపాదించాలని పత్రిక ముఖంగా అందరికీ తెలియజేస్తున్నారని వారు తెలిపారు ఈ సందర్భంగా పల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ

వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య గారికి జరిగిన సన్మానం పాఠశాలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింద అని. ఈ విజయం ఒక్కరోజులో సాధించినది కాదని సమర్థ నాయకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ అద్భుత విజయానికి పునాది వేశాయి.

విద్యాసేవలకు లభించిన ఈ సన్మానం భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించేందుకు పాఠశాల కుటుంబానికి ప్రేరణగా నిలుస్తుంది.అదే విధంగామండలంలో పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండల టాపర్‌గా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షయకు సన్మానం జరగడం ఎంతో గర్వకారణం. కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ చేతుల మీదుగా అక్షయ సన్మానం పొందడం ఆమె కృషికి, పట్టుదలకు దక్కిన గొప్ప గుర్తింపు. సాధారణ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన అక్షయ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందనిఈ విజయానికి అక్షయతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం అందించిన ప్రోత్సాహం ఎంతో విలువైనది. ముఖ్యంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యా ప్రమాణాలను మరోసారి ఈ విజయం చాటిచెప్పిందనిఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,ఖదీర్ పాషా, విజయ్ మోహన్ రాజ్,, అర్చన, జయసుధ శైలజ, సృజన,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళ సంఘ సమైక్యకు ఇచ్చిన బస్సుల ప్రారంభోత్సవానికి బయలుదేరిన మహిళ సభ్యురాలు ఏపిఎం సుభాష్ గౌడ్

- మెదక్ జిల్లాకు మహిళా సంఘాలకు 20 బస్సులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 553 మండలాలకు 553 బస్సులు
- ఆనందాన్ని వ్యక్తం చేసిన మహిళా సంఘ మహిళ సభ్యురాలు





కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూన్ 9

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రం నుంచి హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘ సమైక్య సంఘాల ద్వారా బస్సుల కార్యక్రమ ప్రారంభోత్సవ నీ కి బయలుదేరడం జరిగిందని తెలిపిన వెల్దుర్తి మండల ఎపిఎం భాస్కర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో అత్యుత్తమంగా మహిళా సంఘాల ద్వారా బస్సులను ప్రారంభోత్సవ మహోత్సవానికి కార్యక్రమానికి మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నుండి గ్రామ సంఘం అధ్యక్షురాలు కలిసి ఒక్క బస్ వెళ్లడం జరుగుతుందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండల మహిళా సమైక్య కు ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక్క బస్ ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం అని గత ప్రభుత్వాలు ఏనాడు మహిళా సంఘాలను గుర్తించి వారు చేస్తున్నటువంటి పనులకు ఆదర్శనీయంగా బస్సులను ప్రారంభించడం తో మహిళా సంఘ సభ్యురాలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇలాంటి అభివృద్ధి పనులు రానున్న రోజుల్లో మహిళలకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ఇతర రాష్ట్రాలకు నిదర్శనంగా నిలిచే విధంగానే పరిపాలన సాగుతుందని మెదక్ జిల్లాలో 20 బస్ లు ఇవ్వడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 553 మండలలకు 553 బస్ లు ఇవ్వడం చరిత్ర లోనే చెప్పుకో తగిన మహాత్మ్యమైనా విశేషమని మంగళవారం నాడు అధికారంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం అన్ని బస్ లను అధికారికంగా ప్రారంభం బించారని వారు తెలియజేశారుఈ సమావేశాని వెల్దుర్తి మండలం నుండి అన్నీ గ్రామ సంఘం అధ్యక్షురాలు, వెల్దుర్తి మండల ఎపిఎం సుభాష్ గౌడ్, సీసీ లు విజయలక్ష్మి,స్వప్న, కానిస్టేబుల్ రమేష్ ఆశ వర్కర్ లు వెళ్లడం జరిగిందని ఆయన తెలియజేశారు

# వేములవాడలో నేటి నుండి వారం పాటు ధార్మిక కార్యక్రమాలు

బ్రాహ్మణ నిత్యాన్న సత్రంలో ఏర్పాటు



కరపత్రం ప్రతినిధి వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో నేటి నుండి ఈ నెల 16వ తేదీ వరకు (వారం రోజుల పాటు) వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, ఋత్విగ్వరణంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అనంతరం శ్రీ కృష్ణ యజుర్వేద సంహితార్ధ క్రమ పారాయణం, హవనాలు, వేదపారాయణాలు, ప్రవచనాలు నిర్వహించనున్నారు. జూన్ 11 నుంచి 15 వరకు ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. జూన్ 16న పూర్ణాహుతి, ఆశీర్వచనం, పండిత సన్మానం, బ్రాహ్మణ భోజనాలతో కార్యక్రమాలు ముగియనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# సుభాష్‌నగర్ గుంతల రోడ్ల పనులకు శ్రీకారం



కరపత్రం ప్రతినిధి వేములవాడ

వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్ రహదారిపై ఏర్పడిన గుంతలను మంగళవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ జి. లోకేష్ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే ఈ రహదారిపై శాశ్వత బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పట్టణ రహదారులను అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ రామతీర్థపు మాధవి-రాజు, మున్సిపల్ టెక్నికల్ ఆఫీసర్ అన్వేష్, సిబ్బంది సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో సందర్శనకు ఖని విద్యార్థి రిశ్విక్

- ఇస్రో చైర్మన్ ను కలిసే అవకాశం
- ఈ నెల 12న నేషనల్ టాపర్స్ అవార్డ్ సెరెమనీ



కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూన్ 09:

బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను సందర్శించడానికి, నేషనల్ టాపర్స్ అవార్డ్ సెరెమనీలో పాల్గొనడానికి స్థానిక కృష్ణవేణి స్కూల్ విద్యార్థి రాకం రిశ్విక్ కు ఆహ్వానం అందింది. అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ గత ఫిబ్రవరి 3న ఆన్లైన్ లో నిర్వహించిన ప్రపంచ స్థాయి 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్'లో స్థానిక కృష్ణవేణి స్కూల్ విద్యార్థి రాకం రిశ్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి ప్రశంసలందుకున్నాడు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు ఈ కాంటెస్ట్ లో పాల్గొనగా.. 95 శాతం కంటే అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జూమ్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించి జిల్లా స్థాయి ప్రతిభావంతులను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని తిలక్ నగర్ కు చెందిన రాకం కిరణ్-శ్వేత దంపతుల కుమారుడు, కృష్ణవేణి స్కూల్స్ లో ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న రాకం రిశ్విక్ జిల్లా స్థాయి సెకండ్ టాపర్ గా నిలిచి తన ప్రతిభను చాటాడు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధి ప్రేమ్ రాజ్ చైతన్య, రిశ్విక్ కు బహుమతిగా సైకిల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ నెల 12న బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను సందర్శించడానికి, నేషనల్ టాపర్స్ అవార్డ్ సెరెమనీలో పాల్గొనడానికి ఆహ్వానం పంపారు. ఇస్రో చైర్మన్, ఏరో నాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్.సోమనాథ్ ను కలిసే అవకాశంతో పాటు ఆయనతో గ్రూప్ ఫోటో, డమ్మీ రాకెట్ లాంచింగ్ డెమోను తిలకించడానికి తల్లిదండ్రులతో కలిసి రిశ్విక్ బెంగళూరు బయలుదేరి వెళ్ళాడు. కాగా తమ పాఠశాల విద్యార్థి రిశ్విక్ ఇస్రో సందర్శనకు ఎంపిక కావడంపట్ల పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, క్యాంపస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ గా డాక్టర్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి



కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ :

హుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ గా డాక్టర్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు.

మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంచార్జి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వనరులతో మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించి మరింత మెరుగైన వైద్యం అందేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మేము, మా సిబ్బంది పని చేస్తామని, దానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ప్రస్తుతం హుజూరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నానని కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. సూపరింటెండెంట్ బాధ్యతలు తీసుకున్న డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి కి పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# సేవే జీవిత లక్ష్యంగా పీర్ మహమ్మద్.. ఘనంగా జన్మదిన వేడుకలు

- పేదలకు అన్నదానం, కేక్, స్వీట్లు పంపిణీ చేసిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




కరపత్రం ప్రతినిధి వేములవాడ, జూన్ 09:

సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు పీర్ మహమ్మద్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గత ఐదేళ్లుగా పేద కుటుంబాల్లో జరిగే వివాహాలకు 25 కిలోల బియ్యం అందజేస్తూ, ఆపదలో ఉన్నవారికి తనవంతు సహాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న పీర్ మహమ్మద్ సేవలను ట్రస్ట్ సభ్యులు కొనియాడారు.

అనంతరం లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయాల సమీపంలో పేదలు, అన్నార్తులకు అన్నదానంతో పాటు కేక్, స్వీట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పీర్ మహమ్మద్ మాట్లాడుతూ, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ గత 1886 రోజులుగా నిరంతరంగా పేదలకు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కరోనా కష్టకాలం నుంచి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో తాను భాగస్వామి కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

ఒక రోజు అన్నదానం నిర్వహించడమే ఎంతో కష్టమైన విషయం కాగా, దాతల సహకారంతో వేలాది రోజులుగా నిరంతరాయంగా సేవలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యుల కృషి అభినందనీయమని అన్నారు. తాను కూడా ఈ ట్రస్ట్‌లో సభ్యుడిగా ఉండటం గర్వకారణమని, తన జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.

ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ సమాజంలో సేవా భావంతో ముందుకు వచ్చే దాతలు, సేవా కార్యకర్తల సహకారంతోనే ట్రస్ట్ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి, సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్, మఠం శివకుమార్, పులి రాంబాబు, ముంజ ఉమేందర్ తదితరులు పాల్గొన్నారు.